

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## గుంటూరు పల్నాడు
శుక్రవారం 17 అక్టోబర్ 2025 - పేజీలు 8



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# అవినీతి కంపు..
❑ జిల్లాలో పెట్రేగిపోతున్న లంచావతారాలు
❑ ప్రతి శాఖలో అవినీతి కంపు ❑ ఫిర్యాదు చేస్తేనే ఏసీబీ దాడులు

# ప్రభుత్వానికి తలవంపు..!

రాష్ట్రంలోవివిధ ప్రభుత్వ విభాగాల్లో పాతుకుపోయిన అవినీతి నిర్మూలించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో చిన్న పని కి వెళ్ళినా చేతులు తడపందే పనులు కావడం లేదు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల అండదండలను చూసుకొని దిగువ స్థాయి సిబ్బంది నుంచి ఆ శాఖ ఉన్నతాధికారుల వరకు జలగల్లా మారి రక్తాన్ని పిలుస్తున్నారు. పెద్ద జిల్లాలు విడిపోయి పార్లమెంటుకు ఒక జిల్లా చొప్పున మారినా అన్ని శాఖల్లో అవినీతి మాత్రం పాతదే.. ప్రతి పనికీ కమీషన్లే. కొత్త పాలనా యంత్రాంగంలో కూడా అవినీతి యథేచ్ఛగా సాగుతోంది.అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఇదే తీరు నడుస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు వస్తేనే ఏసీబీ స్పందిస్తోందని, లేకపోతే పట్టించుకోవడం లేదనే వాదన కూడా ఉంది. ఈ అవినీతికి అంతేమైనా ఉందా? అనే చర్చ సాగుతోంది. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తేనే ఏసీబీ అధికారులు దాడి చేసే పరిస్థితికి వచ్చారు. అనేక ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులు పెద్ద ఎత్తున లంచాలకు పాల్పడుతూ ఆ శాఖ ప్రతిష్టకు తీరని మచ్చ తెస్తున్నారు. ఎక్కడైనా ఏసీబీ అధికారుల వలకు చిక్కితే శిక్ష పడకుండా తప్పించుకుంటున్నారు. దీనికి కారణం చట్టంలో ఉన్న లోపాలే. ఒక అధికారి ఎన్నిసార్లు ఏసీబీకి చిక్కినా ఆ ఉచ్చు నుంచి బయట పడ్డాక మళ్లీ అదే శాఖ లో పదోన్నతులు పొంది దర్జాగా కొనసాగుతున్నారు. దీంతో అవినీతి నిరోధక శాఖ పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది. గత పదేళ్ల నుంచి పరిశీలిస్తే ఏసీబీకి చిక్కిన ఎంత మంది అధికారులకు, సిబ్బందికి శిక్షణ పడ్డాయో వారికే తెలియాలి. ఏసీబీకి చిక్కిన ప్రభుత్వ సిబ్బంది కేసు నుంచి బయటపడడానికి బాధితులతో సాక్షులతో, రాజీ పడుతున్నారు. దీనికి కొంతమంది ఉన్నతాధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రభుత్వ.కార్యాలయాల్లో పట్టాదారు పాసు పుస్తకాల కోసం కాళ్ల చెప్పులు అరిగేలా తిరుగుతున్న రైతులు ఎంతో మంది ఉన్నారు. పైసలిస్తేనే పాస్ పుస్తకం ఇస్తామంటూ విఆర్ఓ మొదలు రెవెన్యూ అధికారి వరకు బేరాలు పెట్టి లంచాల కోసం చేతులు చాస్తున్నారు.

తహసీల్దార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు ఫిర్యాదు చేసినా వారికి రెవెన్యూ కార్యాలయాల్లో కాకుండా వీఆర్వోలు అడ్డుపడుతున్నారు. అన్ని జిల్లాలో లక్షలాది వందలాది మంది రైతులు పాసుపుస్తకాలకు దరఖాస్తు చేసుకుని

వివరాలు 2లో...

**దాడులు చేస్తేనే..**
మండలానికో ఏసీబీ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తామని, ఫిర్యాదులకు దిశ యాప్ అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. అవినీతి అంతం చేస్తామంటూ చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి.

# జి.ఎస్.టి 2.0పై ప్రజలు అవగాహనతో ఉండాలి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ గుంటూరు ఉత్సవ్ ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, డిప్యూటీ మేయర్ షేక్ సజీలతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ నెల 19 వరకు గుంటూరు జిల్లా ఉత్సవ్ జరుగుతుంది. ఉత్సవ్ కు ప్రత్యేకంగా లోగో తయారు చేశారు. జి.ఎస్.టి 2.0 పై వినియోగదారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఏ.సి కళాశాల ఆడిటోరియం హాల్ లో ఉత్సవ్ ను ఏర్పాటు చేశారు. ప్రతి రోజు రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్, అమ్మ కాలు జరుగుతాయి. ఒక గృహంలో వంట గదిలో అవసరమగు పచ్చళ్ళు, పొడులతో సహా గృహోపకరణాలు, క్రీడా పరికరాలు, జిమ్ ఫిట్నెస్, సోలార్, బుక్స్ స్టేషనరీ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, వ్యవసాయ పరికరాలు, పురుగు మందులు, అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులు, వాహనాలు, ట్రాక్టర్లు తదితర దాదాపు 70 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. గుంటూరుకు చెందిన అక్షయ గో నిధి సంస్థ ఏర్పాటు చేసిన ప్రకృతి సహిత సామగ్రి పలువురిని ఆకర్షించింది. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఈ సందర్భంగా మాట్లాడుతూ జి.ఎస్.టి తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్య మంత్రి నిర్ణయించడం సంతోషదాయకం అన్నారు. మన రాష్ట్రంలో మాత్రమే అవగాహన కార్యక్రమాలు జరగడం శుభదాయకం అన్నారు. సచివాలయ స్థాయి నుంచి కార్యక్రమాలు జరిగాయన్నారు. రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, వైద్య కేంద్రాలు తదితర అన్ని శాఖల క్షేత్ర స్థాయిలో నిర్వహించామన్నారు. జి.ఎస్.టి



## అభివృద్ధి పనులను వేగవంతం చేయండి- మంత్రి మనోహర్

**గుంటూరు మేజర్ న్యూస్:** తెనాలి పురపాలక సంఘంలోని వివిధ విభాగాల అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారందసమావేశం నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో కమిషనర్ రామ అప్పలనాయుడు, ఇంజినీరింగ్, రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు. పట్టణంలో పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లకు పెండింగ్ ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు.

# కలెక్టర్ ఆదేశాలైతే..
◆ 16 నాటికి ఒక్క షాప్ కు జారి కాని అనుమతి..
◆అగ్నిమాపక శాఖ అధికారులపై అవినీతి ఆరోపణలు

# సో వాట్..!




*గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:*

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే దీపావళి పండుగ ను కొందరు అధికారులు ఆదాయ వనరుగా మార్చుకునే ప్రయత్నం సర్వత్ర విమర్శల పాలవుతోంది. జిల్లా ప్రజలు ఎంతో సంతోషంగా ఈ పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లా అధికారులతో పలుమార్లు సమావేశం నిర్వహించి జిల్లాలో బాణాసంచా తయారీ, విక్రయాలు, నిల్వలు, రవాణ తదితర అంశాల్లో ఎక్కడా ఎటువంటి దుర్ఘటనలు, అవాంఛిత సంఘటనలు జరగ కూడదని హెచ్చరికలు జారీ చేసినా కొందరు అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశిస్తే.. సో వాట్..!! అన్న విధంగా వ్యవహరిస్తుండడం గ్రహనీయం. అనధికార బాణసంచా నిల్వలున్నా.. అనుమతి లేని విక్రయాలు జరిపినా నిబంధనలు మీరినా సంబంధిత శాఖ అధికారులు వేచి చూసే ధోరణిలో ఏ మాత్రం మార్పు రాకపోవడం గమనార్హం. వస్తు వినిమయ వ్యాపారంలో డిమాండ్ అండ్ సప్లై రూల్స్ ప్రకారమే మార్కెట్లో ధరలు నిర్ణయించబడతాయి. అలాగే తయారీ ధరకు అనుగుణంగా కొంత లాభాన్ని జోడించి అమ్మకం ధరను నిర్ణయించడం జరుగుతుంది. అలా కాకుండా దీపావళి పండుగ అన్ని రకాల నిబంధనలకు విరుద్ధంగా ఉండడం దురదృష్టకరం. చెడుపై మంచి నెగ్గాలని మనమందరం కోరుకుంటుంటే అందుకు విరుద్ధంగా అధికారులు వ్యాపారుల అక్రమాలకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. దీపావళి మందుల అమ్మకాలకు ఇచ్చే అనుమతుల మాటున అందిన కాడికి పిండాలని చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

అడిగినంత ఇవ్వకపోతే అనుమతులు ప్రశ్నార్థకమే. పోలీసు శాఖ మొదలుకొని రెవెన్యూ శాఖ, తూనికలు కొలతల శాఖ అంతిమంగా అగ్నిమాపక నిరోధక శాఖ అధికారులు వ్యాపారుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సంబంధం లేని కొన్ని శాఖలు కూడా జోక్యం చేసుకున్నట్లుగా తెలుస్తోంది.

2లో

# కలెక్టర్ ఆదేశాలైతే.. సో వాట్..!

మొదటి పేజీ తరువాయి..

అడిగినంత ఇవ్వకపోతే అనుమతులు రావనే భయాన్ని కలిగిస్తున్నారు. **గతానికి భిన్నంగా కలెక్టర్ ముందస్తు చర్యలు..** గతానికి భిన్నంగా గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తనదైన శైలిలో ముందస్తు చర్యలతో తగు జాగ్రత్తలు తీసుకొని పరిపాలన వ్యవహారాలన్నింటినీ చక్కగా పెడుతున్నారు. నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని చెప్పినప్పటికీ అధికారుల తీరు మారలేదు. ఈ నెల 17వ తేదీ వరకు తాత్కాలిక షాపులు తీసుకోవడానికి దరఖాస్తులు ఇవ్వవచ్చని, 17వ తేదీనే తాత్కాలిక షాపులకు అనుమతులు ఇచ్చేందుకు ఆఖరు తేది అని జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రకటించారు. అయినా 16వ తేదీ రాత్రి నాటికి జిల్లాలో ఒక్క లైసెన్స్ కూడా మంజూరు కాలేదని చెప్పడం అధికారుల అవినీతికి తార్కానంగా నిలుస్తోంది. **షాపులకు అనుమతి ఇవ్వడంలో అధికారుల జాప్యం...** జిల్లాలోని గ్రేటర్ మున్సిపాలిటీలతో కలుపుకొని పట్టణాలు మునిసిపాలిటీలు, మండలాలు అన్ని కలిపి18 మండలాలు ఉన్నాయి. అయినప్పటికీ గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు తాత్కాలికంగా బాణాసంచాలు అమ్ముకోవడానికి ఒక్క షాపుకు అనుమతి కూడా ఎందుకు జారీ కాలేదని అడిగే అధికారులు లేకుండా పోయారు. జిల్లా సమాచారం ఎడిఎఫ్ఓ దగ్గర ఉంది. జిల్లా వ్యాప్తంగా 16వ తేదీ నాటికి తాత్కాలికంగా దీపావళి మందులు అమ్మకానికి సంబంధించిన షాపులకు అనుమతులెన్ని ఇచ్చారని నేటి దినపత్రిక సూర్య విలేకరి వివరణ కోరగా సంబంధం లేని కింది స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని దాటవేశారు. దీపావళి మందుల స్టాల్స్ ఏర్పాటు అంశం గురించి జిల్లా అగ్నిమాపక శాఖ నిరోధక అధికారి ద్వారా జిల్లా ప్రజలకు సమాచారం అందించేందుకు ప్రయత్నించిన నేటి దినపత్రిక సూర్య ప్రతినిధికి సరైన సమాచారం ఇచ్చేందుకు అధికారులు విముఖత చూపారు.

### జిల్లా సమాచారం నా దగ్గర లేదు : ఏడిఎఫ్ఓ

జిల్లా స్థాయి సమాచారం తన వద్ద లేదని, గుంటూరు -1 స్టేషన్ పరిధిలో ఉన్న షాపులకు సంబంధించిన సమాచారం మాత్రమే తన వద్ద ఉందని చెప్పారు. జిల్లా సమాచారం తన వద్ద ఉందని జిల్లా అధికారి అలా ఎందుకు అన్నారో తనకు తెలియదని ఎడియఫ్ఓ గుంటూరు -1 అధికారి నేటి దినపత్రిక సూర్యకు వివరణ ఇచ్చారు. 16వ తేదీ రాత్రి సమయానికి తాత్కాలిక షాపుల నిర్వహణ కోసం సుమారు 18 అప్లికేషన్ లు రాగా వాటిని పరిశీలిస్తున్నామని, హనుమయ్య కంపెనీలో స్టాల్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎప్పుడో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా వెంటనే పరిశీలించి అనుమతులు జారీ చేయవచ్చు కదా అని అడిగిన వ్యాపారులకు 17వ తేదీ వరకు సమయం ఉందని అప్పుడే ఇస్తామని చెప్పడం కోసం మెరుపు. అంటే చివరి క్షణం వరకు వ్యాపారులను మభ్యపెట్టి, షాపుకు అనుమతి వస్తుందో రాదో అనే గందరగోళాన్ని సృష్టించి అయిన కాడికి దండుకోవాలని ఉద్దేశంతోనే వేచి చూస్తున్నారని ఆరోపణలకు అధికారుల పనితీరు అద్దం పడుతోంది.

### అప్లికేషన్లు రాలేదు

అగ్నిమాపక శాఖ గుంటూరు-2 పరిధిలో అప్లికేషన్ లు వ్యాపారుల వద్ద నుండి ఇంకా రాలేదని, వస్తే పరిశీలించి గుంట గ్రౌండ్ లో ఇచ్చే ప్రయత్నం చేస్తామని అగ్నిమాపక శాఖ గుంటూరు -2 అధికారి శ్రీనివాసరావు నేటి దినపత్రిక సూర్యకు వివరణ ఇచ్చారు

# జి.ఎస్.టి 2.0పై ప్రజలు అవగాహనతో ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

తగ్గింపుతో అన్ని వర్గాలకు గొప్ప ఊరట లభించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 4 స్లాబ్ లుగా ఉన్న జి.ఎస్.టిని రెండు స్లాబ్ లుగా తగ్గించిందని చెప్పారు. జి.ఎస్.టి తగ్గింపు వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరుస్తుందన్నారు. చేనేత కళా రంగంలో ఉన్నవారికి ఇది అత్యంత ప్రయోజనకరంగా ఉందని వారికి కేవలం జీరో శాతంతో జి.ఎస్.టి ఉంటుందన్నారు. వాహనాలు ఎలక్ట్రానిక్ గూడ్స్ పైన ధరలు తగ్గడం జరిగిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి నెలకు రూ. 2 వేల నుండి 10 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ధరలు తగ్గలేదని పిర్యాదులు రాకూడదని వ్యాపార వర్గాలను హెచ్చరించారు. పిర్యాదులు స్వీకరణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామన్నారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల మాట్లాడుతూ జి.ఎస్.టి తగ్గింపు గొప్ప ఊరట అన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు పూర్తి స్థాయిలో అవగాహన పొందితేనే ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి తెలియాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జివిస్టి సహాయ కమిషనర్ లు ఆర్.అనసూయ, మల్లిఖార్జున రావు, కార్పొరేటర్ సమత, మెప్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఎ.సి కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్ పాల్గొన్నారు.




# సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని ఎంఎల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నివాసంలో,అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ,రాష్ట్ర అధ్యక్షుడు,కోనూరు సతీష్ శర్మ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఎల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ నిరుద్యోగ యువతకు మంచి అవకాశాలు కల్పించేందుకు సమాఖ్య చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.బ్రాహ్మణ సామాజిక వర్గంతోపాటు ఇతర సామాజిక వర్గాలకు మెగా జాబ్ మేళాలో అవకాశం కల్పించడం శుభతరుణం అని మరియు %ు=% కోడ్ ద్వారా జాబ్ మేళా లో రిజిస్టర్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. గుంటూరు అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు మంచి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు విశేష కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి పులిపాక ప్రసాద్,జాబ్ మేళా మెంబర్లు,కొప్పర్తి సీతా రమేష్,మంచికంటి దివాకర,గుంటూరు జిల్లా అధ్యక్షులు లలిత శాస్త్రి కార్యదర్శి మురళీకృష్ణ ,జిల్లా కార్యదర్శి యేటూరి చక్రధర్ ,మాటేటి నాగరాజు,మాదిరాజు తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 23లోపు ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకోవాలి

**గుంటూరు మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలోని అనధికార లే అవుట్స్, ప్లాట్స్ ని ఈ నెల 23వ తేదీలోపు లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్)లో దరఖాస్తు చేసుకోవాలని, చేసుకోని వాటిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలోని అనధికార లే అవుట్స్ ఎల్ఆర్ఎస్ కి దరఖాస్తు చేసుకునేలా ప్లానింగ్ కార్యదర్శి వారికి తెలియచేయాలని, అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పెండింగ్ లో ఉంచకుండా ఫార్వార్డ్ చేయాలన్నారు. 23వ తేదీ తర్వాత డిప్యూటీ కమిషనర్లతో ప్రత్యేక తనిఖీలు చేపడతామని, అందులో అనధికార లే అవుట్స్ గుర్తిస్తే సంబందిత ప్లానింగ్ కార్యదర్శి, టిపిబిఓలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పరిధిలో అనధికార నిర్మాణాలను లిస్టు సిద్దం చేసుకొని, వాటికి నిర్దేశిత గడువు మేరకు నోటీసులు ఇవ్వాలని, గడువు అనంతరం కూల్చి వేయడానికి సిద్దంగా ఉండాలన్నారు. బిపిఎస్ చట్టం పరిధిలోకి వచ్చే వాటి లిస్టు వేరుగా చేసి, గైడ్ లైన్స్ వచ్చిన అనంతరం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో, డ్రైన్లు, రోడ్ల ఆక్రమణలు చేస్తుంటే కార్యదర్శులు, అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం సరికాదని, అందుకు భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయిలో విధులకు ఆటంకం కల్గించే వారిపై పోలీసు కేసులు నమోదు చేయాలన్నారు. శుక్రవారం నుండి అనధికార నిర్మాణాలకు నోటీసులపై ప్రతి రోజు నివేదిక ఇవ్వాలన్నారు. అనధికార హోర్డింగ్స్ ని తక్షణం తొలగించాలన్నారు. నగరంలో గుర్తించిన 3 వెండింగ్ జోన్లలో స్థానిక వీధి వ్యాపారులను అక్కడే వ్యాపారం చేసుకోవాలని, రోడ్ల మీద, డ్రైన్ల మీద పెట్టకూడదని తెలియచేయాలన్నారు. శారదా కాలనీ రోడ్ విస్తరణలో ఆర్డీపీ మేరకు ఇళ్లు నష్టపోతున్న వారికి నష్ట పరిహారం చెక్ లు ఇచ్చామని, వాటిని దీపావళి అనంతరం తొలగించాలని ఏసిపీని ఆదేశించారు. అలాగే ప్లానింగ్ కార్యదర్శులు అనధికార సెలవులు తీసుకోకూడదని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపిలు, టిపిఎస్ లు, టిపిబిఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.






# అవినీతి కంపు.. ప్రభుత్వానికి తలవంపు..!

మొదటి పేజీ తరువాయి..

వాటి కోసం ఎదురు డబ్బులు ఇస్తే పాస్ పుస్తకం ఇస్తున్నారు. లేదంటే రోజుల తరబడి వీఆర్వోలు, సిబ్బంది, రెవెన్యూ కార్యాలయం అధికారులు తమ చుట్టూ రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది తనిఖీ చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాస్ పుస్తకాలు బయటపడతాయని కొంతమంది రైతు సంఘం నాయకులు చెబుతున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా తమకు పాసు పుస్తకాలు ఇవ్వడం లేదని, మ్యూటేషన్ జరగడం లేదని రైతులు ఏసీబీ అధికారులకు గతంలోఫిర్యాదు చేసిన దాఖలాలు ఉన్నాయి. జిల్లాలోని పలు రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి ఎక్కువగా జరుగుతోందని, డాక్యుమెంటు రైటర్లు అధికారులకు ముడుపులు ముట్టచెప్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ఏసీబీ అధికారులు దాడులు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న చిన్నాచితక సిబ్బందిపై ఏసీబీ దాడులు జరుగుతున్నాయి పెద్ద చేపల పై వల వేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి ప్రజలు ఎవరైనా అవినీతిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తేనే తప్ప సొంతగా దాడులు చేసిన సందర్భాలు లేవు. ఒకవేళ ఎవరైనా అవినీతిపై ఫిర్యాదు చేస్తే గోప్యంగా ఉంచాల్సిన ఏసీబీ కార్యాలయ సిబ్బంది ముందుగానే లీకులు ఇస్తున్నారని పలువురు చెబుతున్నారు. ఏసీబీ అధికారులు మాత్రం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ఫిర్యాదు చేయడానికి నంబరు కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని, ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వెంటనే దాడులు చేస్తున్నామని చెబుతున్నారు. ఇంత చేసి ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే తప్ప పట్టించుకోకపోతే ఏం లాభం అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ప్రతి శాఖలో ఇదే తీరు..

అవినీతి ఏ ఒక్క శాఖకో పరిమితమైందనుకుంటే పొరబాటే. ఆదాయం ఎక్కువ ఉన్న ప్రతి శాఖలో డబ్బులు దండుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. జనావా సాలు పెరుగుతుండటంతో ప్రతి చోట లే అవుట్లు వెలుస్తున్నాయి. వీటి అనుమతి పనులను ప్లానింగ్ విభాగం చూస్తుంది. లే అవుట్ విస్తీర్ణం చూసి, ఎకరాల చొప్పున ఇంత అని తీసుకుంటారు. పొలాలను సర్వే చేసే సర్వేయర్లది మరో లెక్క. డబ్బు లను బట్టి సరిహద్దులు మారిపో తుంటాయి. వీరి తీరుతో సరిహద్దు వివాదాల్లో రెండు వర్గాల వారు సతమ తమైన సందర్భాలు ఇలాంటి వ్యవహారాలు అనేకం ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రాంతం లో చూసినా మునుపెన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. పంచాయతీ కార్యదర్శి నుంచి భూమి కన్వర్షన్ చేసే రెవెన్యూ అధికారుల వరకూ పెద్ద ఎత్తున లంచాలు గుంజుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమంగా ప్లాట్లు వేసిన వారి పై చర్యలు లేవు. ఆరోపణలు వచ్చిన చోట తనిఖీలు కూడా లేవు. జిల్లా నలుమూలల అక్రమ ప్లాట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న నాయి. బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కూడా ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం కొంతమంది బ్రోకర్లు రాజకీయ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తూ తూ అక్రమ పద్ధతిలో రియల్ వ్యాపారానికి ద్వారాలు తీస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇక రవాణా శాఖలో దళారులు లేకుండా పని జరగడం దాదాపు అసాధ్యమే! ఇవన్నీ అందరికీ తెలిసి జరుగుతున్న వ్యవహారాలే! ఇలాంటి అధికారులపై ఏసీబీ కొరడా ఝుళిపించాలని ప్రజానీకం కోరుతోంది. ఎక్కువ లంచాలు గుంజుతున్న ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించి ఏసీబీ అధికారులు తనిఖీలు చేయాలి. అంతేకాకుండా అధికారుల ఆస్తిపాస్తులు పై కూడా సుమోటోగా స్వీకరించి దాడులు చేసి అవినీతిని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.

### పర్సంటేజీ ప్రకారం..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతికి అంతే లేదు. అస్తికి సంబంధించిన క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ చేస్తే దానికి విలువలో ఇంత శాతం అంటూ తీసుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. రూ. పది లక్షల విలువ చేసే భూమి కొంటే కనీసం రూ.పదివేల సమర్పించుకోవాల్సిందే! ఈ వ్యవహారం డాక్యుమెంటు రైటర్ల చేతుల మీదుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో కొంతమంది సబ్ రిజిస్ట్రార్ల తీరును గమనించి ఆ శాఖ ఉన్నతాధికారులు సంవత్సర కాలంలో పలువురిని బదిలీ కూడా చేశారంటే ఈ శాఖలో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లేందుకు అనేకమంది రిజిస్ట్రార్లు పోటీ పడుతున్నారు.




## అత్యవసర వైద్య సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**సత్తెనపల్లి రూరల్,మేజర్ న్యూస్:** కార్డియోపల్మోనరీ రిససిటేషన్ అనేది గుండె లేదా శ్వాసకోశ అరెస్ట్ సమయంలో ఉపయోగించే అత్యవసర ప్రక్రియ అని .. ఇది గుండెకు పునర్జీవనిస్తుందని ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు అన్నారు గురువారం నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ కార్యక్రమంలో భాగంగా సిపిఆర్ వారోత్సవాలను ప్రభుత్వం వారం రోజులు పాటు నిర్వహించింది ముగింపు కార్యక్రమంలో భాగంగా... సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ... వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. గుండెపోటు వస్తే దానిని ఎలా పరిగణించాలో గ్యాస్ ట్రబుల్ వచ్చినా గాని దాని నుండి హార్ట్ ఎటాక్ వచ్చిన ఎలా పరిగణించాలో దానిని ఎలా గుర్తించాలో వివరించారు. ఆకస్మిక శ్వాస, హృదయ స్పందన పునరుద్ధరించబడే వరకు ప్రసరణను నిర్వహించడానికి, శ్వాస తీసుకోకుండా లేదా అసాధారణ శ్వాస తీసుకోవడంతో స్పందించని సి పి ఆర్ కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉన్నారు.




## రోటరీ ఆధ్వర్యంలో 19న ఉచిత వెరికోస్ వీన్స్ వైద్య శిబిరం

**తెనాలి, మేజర్ న్యూస్:** హైదరాబాదు ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వారి సహకారముతో రోటరీ క్లబ్ ఆప్ తెనాలి వైకుంఠపురం వారు బుర్రిపాలెం రోడ్ లోని బీసీ కాలనీ లోని రంగస్థలం కళాకారుల భవనం నందు ఉచిత వెరికోస్ వీన్స్ వైద్య శిబిరం ఆదివారం నిర్వహించనున్నట్లు చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. వైద్య శిబిరంలో వెరికోస్ వీన్స్ సమస్య ఉన్నవారికి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో రూ.5 వేలు విలువగల పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. వెరికోస్ సమస్య ఉన్నవారు వైద్యసేవల పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు గరికిపాటి సుబ్బారావు, రోటరీ డిస్టిక్ 3150 అమరావతి రీసన్ క్యాన్సల్ ఎవర్నెస్ చైర్మన్ కన్నెగంటి మురళీకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ, పావులూరి రాంబాబు, ఈదర శ్రీనివాసరావు ,జగదీశ్వరమ్మ మల్లాది అర్జున్, కళాకారుల సంఘం తరపున చెరుకుపల్లి సింగా రావు, దేవరపల్లి భవాని, ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ ప్రతినిధి డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ లో 4.4 కేజీల గంజాయి స్వాధీనం



**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలి రైల్వే స్టేషన్లో గంజాయిని రైల్వే పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. టాటానగర్ నుండి ఎర్నాకులం వెళ్లే రైలులో గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు రైల్వే పోలీసులు సోదాలు నిర్వహించారు. రైలులోని ఎస్ త్రీ బోగీలో ఒక బ్యాగులో 4.400 కేజీల గంజాయిని తహశీల్దారు కె వి గోపాలకృష్ణ సమక్షంలో రైల్వే ఎస్ ఐ వెంకటాద్రి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తి పరారైనట్లు ఎస్ ఐ వెంకటాద్రి తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ డీలర్స్ సమస్యలు పరిష్కరించండి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ సమస్యలు పరిష్కరించాలని, అలాగే రైతాంగానికి సంబంధించిన సేవలు అందించడంలో అధికారులు డీలర్లకు సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి వ్యవసాయ శాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ ని కోరారు.ఆంధ్రప్రదేశ్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున నూతనముగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ గురువారం మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రంలోని డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను, ఫర్టిలైజర్స్ లభ్యత విషయం గురించి తెలియజేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ రబీ సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేస్తూ డీలర్లు ఎదుర్కొనుచున్న సమస్యలను



పరిష్కరించటానికి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. వ్యవసాయ శాఖ కమిషనర్ ని కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి కోశాధికారి కె విజయకుమార్, ఉపాధ్యక్షులు చక్కా రవికుమార్, భీమవరపు శ్రీనివాస రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్ చలపతిరావు, బి సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

## నేతాజీ నగర్‌లో జెడ్పీహెచ్.ఎస్‌ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు గ్రామీణ మండలం లాలుపురంలో గల నేతాజీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకటవ తరగతి విద్యార్థుల హాజరు పరిశీలించారు. మొత్తం విద్యార్థుల సంఖ్య, హాజరు. హాజరు కాని విద్యార్థుల వివరాలు యాప్ లో తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను తనిఖీ చేశారు. తరగతి గదిలో ఉన్న బోధనోపకరణాలను గూర్చి అడుగగా స్వయంగా తయారు చేసి విద్యార్థుల బోధనకు ఉపయోగించడం జరుగుతుందని వివరించడంతో సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రంన్నీ తనిఖీ చేశారు. విద్యార్థుల ఎత్తు, బరువులను పరిశీలించారు. విద్యార్థులకు గుణాత్మక, ప్రామాణిక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చిన్నప్పటి నుండి విలువలతో కూడిన విద్య అవసరమని చెప్పారు. సొంత పిల్లల్లా చూసుకుంటూ ఆదర్శప్రాయమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థుల చక్కటి ప్రవర్తన, ఉన్నత విద్య, వారి ఆరోగ్యం ప్రధాన బాధ్యతగా ఉపాధ్యాయులు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనం నాణ్యత, తాగునీటిలో ఎటువంటి అలసత్వం వద్దని స్పష్టం చేశారు. ప్రధాన ఉపాధ్యాయులు అన్వర్ భాషా విద్యార్థుల హాజరు, యాప్ లో నమోదు తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కాకతీయ విద్యాసంస్థల ఉపాధ్యాయుడుకు టీచర్స్ ఎక్స్ లెన్సీ అవార్డు ప్రధానం

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెద్దకూరపాడు శ్రీ కాకతీయ విద్యాసంస్థల్లో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న షరీఫ్ కు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్స్ ఎక్సలెన్సీ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమొక్రటిక్ వారి ఆధ్వర్యంలో శ్రీ కాకతీయ విద్యాసంస్థల్లో గణిత ఉపాధ్యాయుడు గా గత 23 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన షేక్ . మస్తాన్ షరీఫ్ కి మాజీ ఎమ్మెల్సీ ఏ ఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు చేతుల మీదుగా అవార్డును అందచేశారు. షరీఫ్ ని శ్రీ కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో,దుశ్శాలు వాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ కాకతీయ విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ దీవి లలిత బాబు మాట్లాడుతూ అంకిత భావంతో,నిబద్ధతతో వృత్తికే వన్నె తెచ్చేలా పనిచేసే షరీఫ్ కి అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుడు షరీఫ్ మాట్లాడుతూ తాను ఎప్పుడూ అవార్డుల కోసం పనిచేయలేదని తన విధులను బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించానని తనకు తెలిసిన జ్ఞానాన్ని విద్యార్థులకు బోధించాను అన్నారు. తన ఈ అవార్డుకు కారణమైన శ్రీ కాకతీయ విద్యాసంస్థ యాజమాన్యానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, తనను సత్కరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ శీలంనేని సాంబశివరావు,సొసైటీ ప్రెసిడెంట్ శీలంనేని ఇందిరాదేవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ఉండాలి




**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్:** విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకుంటూ ముందుకు సాగాలని గుంటూరు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. కొర్ర విజయలక్ష్మి అన్నారు. గురువారం వట్టిచెరుకూరు మండలం పరిధిలోని పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలోపాలిటెక్నిక్ విద్యార్థినిల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన విజయలక్ష్మి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుండి ప్రతిభను చాటాలని, ఆరోగ్య పరంగా జాగ్రత్తగా ఉండి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, సమాజానికి మేలుచేసే మంచి పౌరులుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళు ళ్ళ మాట్లాడుతూ మహిళలకు డిప్లొమా, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ ఎం.టెక్ మరియు ఎంఫార్మసీ వంటి అన్ని విభాగాలను కలిగిన ఏకైక విద్య సంస్థ తమదే అని తెలిపారు . విద్యార్థులు ఎక్కడ ఉన్నా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, లైవ్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. సాంకేతికతపై అవగాహన పెంచుకొని ఉజ్వల భవిష్యత్తు దిశగా బంగారు బాట వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కె. వెంకటేశ్వరరావు , ప్రిన్సిపల్ అప్పారావు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్:** విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకుంటూ ముందుకు సాగాలని గుంటూరు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. కొర్ర విజయలక్ష్మి అన్నారు. గురువారం మధ్యాహ్నం వట్టిచెరుకూరు మండలం పరిధిలోని పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలోపాలిటెక్నిక్ విద్యార్థినిల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుండి ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ మహిళలకు డిప్లొమా, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ ఎం.టెక్ మరియు ఎంఫార్మసీ వంటి అన్ని విభాగాలను కలిగిన ఏకైక విద్య సంస్థ తమదే అని తెలిపారు . విద్యార్థులు ఎక్కడ ఉన్నా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, లైవ్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. సాంకేతికతపై అవగాహన పెంచుకొని ఉజ్వల భవిష్యత్తు దిశగా బంగారు బాట వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కె. వెంకటేశ్వరరావు , ప్రిన్సిపల్ అప్పారావు , డీన్స్ కిషోర్ బాబు , పోపూరి రమేష్ బాబు , విభాగాధిపతులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.డీన్స్ కిషోర్ బాబు , పోపూరి రమేష్ బాబు , విభాగాధిపతులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సుకు సహకరించి వ్యాపారం చేయాలి



గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ : గుంటూరు మిర్చి యార్డులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి గురువారం పర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు. రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. బిడ్డింగ్ రూమ్ ను పరిశీలించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్ ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు స్వయంగా విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 415 మంది ట్రేడర్లు ఉన్నారని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయని వివరించారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో ఏబై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేసియా, మలేసియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనది పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటం వలన ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఏ.చంద్రిక పాల్గొన్నారు.

# అభివృద్ధి జీర్ణించుకోలేకనే వైసీపీ ఆరోపణలు



తెనాలి, మేజర్ న్యూస్: చేతగాని పాలనతో గత ఐదుఏళ్ళు ప్రజలను నయ వంచన చేసిన ఘనత వైసీపీ పాలకులదని పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ ఎద్దేవా చేశారు. గురువారం స్థానిక రామలింగేశ్వరపేట లోని టీడీపీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖుద్దూస్ మాట్లాడుతూ ప్రపంచ దిగ్గజ కంపెనీ గూగుల్ సంస్థ విశాఖ రావడాన్ని వైసీపీ శ్రేణులు జీర్ణించుకోలేక పోవడం వారి గుణాన్ని తేటతెల్లం చేస్తుందన్నారు. చదువుకున్న విద్యార్థులకు,నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం వారి జీవితాల్లో వెలుగులు నిండడం వైసీపీకి ఏమాత్రం ఇష్టం లేకుండా పోయిందని అన్నారు. జగన్ రెడ్డి తన 5ఏళ్ళ పాలనలో ఒక్క ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య ఇవ్వకపోగా యువతను గంజాయి, మద్యపానం వంటి వ్యసనాలకు బానిసలుగా చేసిన ఘన చరిత్ర కలిగిన వాడని అంటూ విమర్శించారు. రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ పై సుమోటో కేసు నమోదు చేయాలని, నారా లోకేష్ ను ప్రశ్నించే స్థాయి భరత్ కు లేదన్నారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ వైసీపీ అహంకార పాలనతో గాడి తప్పిన రాష్ట్రాన్ని ఒక వైపు గాడిలో పెడుతూ జిల్లాకొక పరిశ్రమని తీసుకొచ్చే విధంగా కృషి చేస్తుంటే ఓర్చుకోలేక ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా ఏదో బురద జల్లుదామని చేస్తున్న ప్రయత్నాలు ప్రజలు ఎప్పటికీ నమ్మరని అన్నారు. బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఫణిదపు దుర్గ మాట్లాడుతూ గూగుల్ సంస్థ ద్వారా రాష్ట్రంలో యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా రెండు లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. మరిన్ని పరిశ్రమలు తెచ్చే విధంగా సీఎం చంద్రబాబు, యువనేత విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఓ వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం డబుల్ ఇంజన్ ప్రభుత్వం సమపాళ్ళలో చేస్తుందని భావి తరాలకు ఏవిధమైన ఇబ్బంది లేకుండా బంగారు బాట వేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అనారు. వైసీపీ కుట్ర రాజకీయాలను,కుతంత్రాలను రాష్ట్ర యువత నమ్మొద్దని హితవు పలికారు. సమావేశంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు అక్కిశెట్టి వెంకటేశ్వరరావు,రాష్ట్ర ఐటీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్, దొప్పలపూడి శ్యామ్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, రబ్బానీ, ఎన్టీఆర్ జగన్, పెసర్లంక శ్రీను, చైతన్య, నాగూర్, శ్రావణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జూలకల్లులో హ్యాండ్ వాష్ డే

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ పిడుగురాళ్ల ప్రాజెక్ట్ పరిధిలోని జూలకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం మరియు గ్లోబల్ హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ పి.రాజేశ్వరి, సూపర్వైజర్ నాగమణి, కోటేశ్వరి, మహిళా సంరక్షణ కార్యదర్శి రాధిక, హెడ్మాస్టర్ సిహెచ్ సుబ్బరామయ్య, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితుడిని పట్టుకున్న రైల్వే పోలీసులు

**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి :** ప్రయాణికురాలిపై అత్యాచారం చేసిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. సీసీ కెమెరాల సాయంతో నిందితుడిని గుర్తించారు. తెనాలి స్టేషన్‌లో గుంటూరు రైల్వే పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. 35 ఏళ్ల మహిళ సోమవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో సంత్రగాచి స్పెషల్ రైలు మహిళా బోగీలో ఎక్కారు. గుంటూరు వచ్చేసరికి ఆ భోగిలో ప్రయాణికులు ఎవరూ లేరు. ఆమె మాత్రమే మిగిలారు. రన్నింగ్ ట్రైన్‌లో మహిళ భోగికి ప్రవేశించాడు. కొద్దిసేపటికే తలుపు మూసివేసి ఆమెను కత్తితో బెదిరించాడు. ఆమె వద్ద ఉన్న రూ.5,600, సెల్‌ఫోన్, హ్యాండ్‌బ్యాగును లాక్కొని దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. పెదకూరపాడులో ఫలకనామ ఎక్స్‌ప్రెస్ క్రాసింగ్ కోసం రైలును నిలిపివేశారు. అదే అదునుగా పెదకూరపాడు రైల్వే స్టేషన్ దిగి పారిపోయాడు. మంగళవారం రైలు చర్లపల్లి స్టేషన్‌కు చేరుకున్న అనంతరం బాధితురాలు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నడికుడి జీఆర్పీ పోలీసులకు బదిలీ చేశారు.

# ఆర్.వి.ఆర్ అధ్యాపకురాలికి జాతీయ స్థాయి అవార్డు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఆర్‌వీఆర్ అండ్ జేసీసీఈ ఎస్‌టీపీ ఫౌండేషన్ (ఆర్‌జేఈ నెస్ట్) పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకురాలు డా.జి.కవిత జరిపిన పరిశోధనకు జాతీయ స్థాయిలో లభించిన అవార్డు, కళాశాల పరిశోధనా రంగం సాధిస్తున్న పురోగతికి ప్రతీకగా నిలుస్తోందని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పుదుచ్చేరిలో ప్రొఫెషనల్ అసోసియేషన్ సహకారంతో బ్రైనీమీట్ సంస్థ నిర్వహించిన "2వ అంతర్జాతీయ మహిళా పరిశోధకుల అవార్డు కార్యక్రమం"లో దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలకు చెందిన 84మంది మహిళా పరిశోధకులు పాల్గొన్నారు. వారిలో ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డా.జి.కవిత "అడసోర్ప్షన్ ఆఫ్ టెక్స్టైల్ డైస్ యూసింగ్ బయో ఆక్టివ్ ఫిల్టర్ బెడ్స్" అనే శీర్షికతో తన పరిశోధన ప్రదర్శించారు. ఈ పరిశోధనలో చిన్న, మధ్య తరహా టెక్స్టైల్ డైయింగ్ యూనిట్ల నుండి నీటి వనరులు మరియు నేలల్లోకి విడుదల అవుతున్న విషపూరిత రంగు రసాయనాల సమస్యకు పరిష్కారం చూపే హార్డ్‌వేర్ నమూనాను రూపొందించారు. ఈ పరిశోధన జాతీయ స్థాయిలో విశేష గుర్తింపును సాధించి అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మరియు కళాశాల సిబ్బంది కవితను సత్కరించారు. కళాశాల ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా సమాజానికి ఉపయోగకరమైన పర్యావరణ పరిరక్షణలో కవిత చేసిన పరిశోధన ప్రశంసనీయం అని తెలిపారు. ఆమె రూపొందించిన ప్రోటోటైప్ ను స్టార్టప్‌గా అభివృద్ధి చేసే దిశగా నిధుల ద్వారా రూ.8 లక్షల మంజూరు చేయడం గర్వకారణమని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్‌వీఆర్ అండ్ జేసీసీఈ ఎస్‌టీపీ ఫౌండేషన్ (ఆర్‌జేఈ నెస్ట్) ద్వారా ఇప్పటివరకు 31 కొత్త స్టార్టప్‌లు నెలకొల్పబడ్డాయని, వీటిలో 16 స్టార్టప్‌లకు %ఇఊ% నిధుల ద్వారా 77 లక్షల రూపాయల వరకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇది కళాశాల పరిశోధనా రంగానికి మరింత ప్రేరణగా మారిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్%డ%డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాస రావు, కళాశాల ఇంక్యుబేషన్ సెంటర్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డా.ఎం.వి.పి. చంద్రశేఖర్ రావు, సి.ఈ.ఓ డా.ఆర్.హఫీజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పెదకాకాని శివాలయములో కార్తీమాస ఏర్పాట్లు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రసిద్ధిగాంచిన పెదకాకాని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో ది. 22.10.2025 బుధవారము నుండి ది. 20.11.2025 గురువారము వరకు లోకకళ్యాణార్థం శ్రీ మల్లేశ్వరస్వామి వారికి కార్తీకమాసము అంతయూ ఉదయం గం.8.30 నుండి మహాన్యాసపూర్వక రుద్రజప, రుద్రహోమ మరియు ఏకాథ రుద్రాభిషేకము జరుగునని అలాగే ప్రతి రోజు ఉదయం గం. 9.00 నుండి రుద్రహోమం, శుక్రవారము, పౌర్ణమి రోజులలో చండి హోమము, కేధారేశ్వరస్వామివారి వత్రము, సాయంత్రం గం.4.30 నుండి గం.7.00 వరకు అష్టోత్తర పూజ కార్యక్రమము జరుగునని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. పరమేశ్వరునికి అత్యంత ప్రీతిప్రాతమ్మైన కార్తీకమాసములో భక్తుల సౌకర్యార్థము కార్తీకమాసం నిత్య పరోక్షసేవ అభిషేక పథకమునకు భక్తులు రూ.1,000/-లు చెల్లించి పాల్గొను భక్తులకు కార్తీకమాసం అనంతరము శ్రీ స్వామి వారి ప్రసాదముగా శేషవస్త్రము, పంచకజ్జాయ ప్రసాదము వారి చిరునామాకు పోస్టు ద్వారా అందజేయుట జరుగునని కావున భక్తులు అధిక సంఖ్యలో కార్తీకమాస నిత్యాభిషేక పథకము నందు పాల్గొని శ్రీ స్వామి వారి అనుగ్రహ కృపాకటాక్షములకు ప్రాతులు కావలసినదిగా, నిత్యాభిషేకము పథకము చేరిన భక్తులకు కార్తీకమాసంలో ఆది,సోమ వారములు, పౌర్ణమి రోజు మినహా ఇతర రోజులలో ప్రత్యేక క్యూల్కెను ద్వారా శ్రీ స్వామి వారి దర్శనమునకు అనుమతించబడునని ఆలయ ఉపకమీషనరు తెలిపారు. కార్తీకమాసములో భక్తులు సౌకర్యార్థము ప్రత్యేక క్యూల్కెనులు ద్వారా దర్శనము, అదనము సిబ్బందితో ప్రత్యేక శానిటేషన్, పోలీసు, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, గ్రామపంచాయితీ తదితర శాఖల సహకారముతో విజయవంతముగా పూర్తి చేయుట జరుగునని, కార్తీకమాస పర్వదినములలో ఆలయ ప్రాంగణము ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ, పూలంకరణలతో ఆలయము శోభాయమానముగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకున్నట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

# జిఎంసిలో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్



**గుంటూరు మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహించే ప్రజారోగ్య, ఇంజినీరింగ్ కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు అందించేందుకు ఈ నెల 17న (శుక్రవారం) సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నకిలీ మద్యం నిర్మూలనకు "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్

నరసరావుపేట మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లాలో నకిలీ మద్యం నిర్మూలనకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను ప్రవేశపెట్టినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే. శ్రీనివాస్ తెలిపారు. నరసరావుపేటలోని డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నకిలీ మద్యం గుర్తించే విధానాలు, యాప్ వినియోగం, ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు వంటి వివరాలను వెల్లడించారు. నకిలీ మద్యం గుర్తించడం ఎలా అంటే... మద్యం సీసాపై సీల్ హోలోగ్రామ్, బార్‌కోడ్ ఉంటాయి. వీటిని స్కాన్ చేస్తే ఎప్పుడు, ఎక్కడ తయారైంది, ఎటు నుంచి వచ్చింది, ఏ దుకాణానికి సరఫరా అయింది వంటి వివరాలు తెలుస్తాయి. నకిలీ మద్యమని తేలితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 14405కు ఫిర్యాదు చేయాలని, 24 గంటల్లోపు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను సెల్‌ఫోన్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇన్‌స్టాల్ చేసిన తర్వాత రెండు ఎంపికలు కనిపిస్తాయి – ఒకటి వినియోగదారుల కోసం, మరొకటి మద్యం దుకాణాల నిర్వహణ కోసం. వినియోగదారులు బాటిల్‌పైన ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి 'వెరిఫై ప్రోడక్ట్' ఎంచుకుంటే బ్యాచ్ నంబర్, తయారీ స్థలం, సరఫరా వివరాలు, బ్రాండ్ పేరు, ధర వంటి సమాచారం స్క్రీన్‌పై డిస్‌ప్లే అవుతుంది. నకిలీ మద్యమైతే 'డీటెయిల్స్ నాట్ ఫౌండ్' అని చూపిస్తుంది. ఈ యాప్ ద్వారా సమాచారం జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి డేటాబేస్‌కు చేరుతుంది. ప్రజలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అసలు మద్యం కొనుగోలు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ గా సెల్ బాబు ఎన్నిక

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** (ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ) ఏఐహెచ్ఆర్పి కౌన్సిల్, యాంటీ కరప్షన్ క్రైమ్ కంట్రోల్ విభాగానికి రాష్ట్ర చైర్మన్ గా సెల్ బాబును ఎన్నుకున్నారు. హెచ్ఆర్పీ కౌన్సిల్ ఫౌండర్ సిరాజుద్ధీన్, నేషనల్ సెక్రెటరీ హాఫీస్ హుస్సేన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐహెచ్ఆర్పి కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ గా నియమితులైన సెల్ బాబు మాట్లాడుతూ మానవ హక్కుల మీద పోరాటం చేయడంలో తన వంతు సహాయసహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది.

## ప్రధానమంత్రి సభకు హాజరైన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖ నాయకులు హాజరయ్యారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద బాబు తన సిబ్బందితో కలిసి భారీ ఎత్తున ఈ సభకు తరలివెళ్లారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వాయుసేన విమానంలో ఉదయం 9:55 గంటలకు కర్నూలు చేరుకున్నారు. అక్కడి నుంచి సైనిక హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లి భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం 2:20 గంటలకు కర్నూలు తిరిగి చేరుకుని సూపర్ జీఎస్టీ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. సభలో ప్రధాని మోదీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించి, ఏపీలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల విజనరీ నాయకత్వాన్ని ప్రశంసించారు. ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తూ డబుల్ ఇంజిన్ ప్రభుత్వ సహకారంతో ఏపీ ప్రగతి పథంలో దూసుకెళ్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మోదీని ప్రశంసిస్తూ, ఆయన సంకల్పంతో భారత్ 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరిందని, ఇది మోదీ గొప్పతనమని కొనియాడారు. ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా మోదీ నిస్వార్థ సేవను మెచ్చుకుని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 15 ఏళ్ల పాటు పాలన కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.డాక్టర్ చదరవాడ అరవింద బాబు తన బృందంతో కలిసి ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం ద్వారా నరసరావుపేట నియోజకవర్గ ప్రజల పక్షాన బలమైన ప్రాతినిధ్యాన్ని వ్యక్తం చేశారు. ఈ సభలో ఆయన చూపిన చొరవ, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయానికి ఉదాహరణగా నిలిచింది.



## జి.ఎస్.టి తగ్గుదల గొప్ప ఊరట

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జి.ఎస్.టి తగ్గుదల గొప్ప సామాన్య, మధ్య తరగతి ప్రజలకు గొప్ప ఊరటను ఇచ్చిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నసీర్ మహమ్మద్ అన్నారు. "సూపర్ జి.ఎస్.టి- సూపర్ పొదుపు" ప్రచారంలో భాగంగా గుంటూరు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో పయనీర్ ఆటోమొబైల్స్ మహింద్ర వాహనాల డీలర్ ల సౌజన్యంతో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వస్తువుపై జి.ఎస్.టి తగ్గిందన్నారు. జి.ఎస్.టి తగ్గించడం వలన రూ.8 వేల కోట్ల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడిందన్నారు. నష్టం వాటిల్లినా పేద , మధ్యతరగతిపై భారం పడకుండా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఉప రవాణా కమీషనర్ కె.సీతారామిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ "సూపర్ జి.ఎస్.టి - సూపర్ పొదుపు" లో భాగంగా వాహనాలపై జి.ఎస్.టి తగ్గించడం జరిగిందన్నారు. వాహనాల కొనుగోలులో 28% నుండి 18%, ట్రాక్టర్ల కొనుగోలు పై 12% నుండి 5%, సరుకు రవాణా వాహనాల పై థర్డ్ పార్టీ ఇన్సూరెన్సు 12% నుండి 5% , వాహనాల స్పేర్ పార్ట్శ్ పై 28% నుండి 18% తగ్గించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7 నియోజకవర్గాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. కార్యక్రములో ఎనిమిది వందలకు పైగా వాహన వినియోగదారులు, వివిధ వాహన డీలర్లు, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్లు , ఆటో యూనియన్లు , ఆటో నగర్ కార్మిక సిబ్బంది, ఆర్ టి ఓ కె. శ్రీ హరి , పయనీర్ ఆటో వరల్డ్ ఏం డి జి చక్రధర్ , మోటార్ వాహన తనిఖీ అధికారులు వి. విజయ సారధి, కె. మల్లేశ్వరి, జి. సౌజన్య, జి.ఎస్.టి అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణని వ్యతిరేకిస్తూ... సంతకాల సేకరణ

### మండల కన్వీనర్ "మద్దు ప్రసాద్

**మాచవరం మేజర్ న్యూస్:** వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి అదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి నాయకత్వంలో వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమములో భాగముగా గురువారం మాచవరం గ్రామం నందు రచ్చబండ" కార్యక్రమం నిర్వహించిన మాచవరం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దు ప్రసాద్ హాజరై మాట్లాడుతూ పల్నాడుకు మణి హారం గా ఉన్న మెడికల్ కాలేజ్ ని ప్రైవేట్ కరుణ చేస్తే ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మారెడ్డి, సర్పంచ్ రాగిడి నరేష్, ఎంపీటీసీ చిట్టిప్రోలు గురవయ్య మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్ జానీ, మండల యూత్ అధ్యక్షులు పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు అంబటి కోటయ్య,గురజాల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు కే .కిషోర్, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు , మాజీ మండల వైసీపీ అధ్యక్షులు గుర్రం గురవారెడ్డి, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి .కాశీ విశ్వనాథం యం.అనిల్, అయ్యప్ప, నల్ల మేకల తిరుపతిరావు, వేమవరపు సర్పంచ్ పెరుగు రోసయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెట్టుబడి వ్యయం తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలి.. జిల్లా కలెక్టర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో వ్యవసాయ , ఉద్యాన , పాడి పరిశ్రమ రంగాల్లో పెట్టుబడి వ్యయం తగ్గించి దిగుబడులు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు అవలంభించాల్సిన పద్ధతులపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. గురువారం సాయంత్రం కలక్టరేట్ లోని వీసీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వ్యవసాయ , ఉద్యాన , పశు సంవర్ధక , మైక్రో ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ , ఉద్యాన పంటల సాగు వివరాలు , దిగుబడి , సాగు ప్రోత్సాహానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు , రాయితీల వివరాలను , పంటల వారీగా సాగు పెట్టుబడి , దిగుబడి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవసాయ , ఉద్యాన శాఖాధికారులు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. అదే విధంగా పశు సంవర్ధక శాఖ ద్వారా పశువులకు అందిస్తున్న పశుగ్రాసం వివరాలు , వైద్య సేవలు , పాడి పరిశ్రమ ద్వారా రైతులు పొందుటున్న ఆదాయ వివరాలను పశు సంవర్ధక శాఖాధికారులు తెలియజేశారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ ద్వారా రాయితీతో రైతులకు అందించిన స్పింకర్లు , డ్రిప్ యూనిట్ల వివరాలను ఏపిఎంఐపి అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ లో వ్యవసాయ , అనుబంధ రంగాలు నిర్దేశిత లక్ష్యాల మేరకు స్పష్టమైన అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వర రావు, జిల్లా ఉద్యాన అధికారి రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ జెడిఏ సత్యనారాయణ , ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వజ్రశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ జిఎస్టి - సూపర్ ఆదా

### జిఎస్టి 2.0 ప్రయోజనాలు వివరించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం చేపట్టిన సూపర్ జిఎస్టి - సూపర్ ఆదాలు అవగాహన కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట 29వ వార్డులో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు గడప గడపకు తిరిగి 2.0 సంస్కరణల ప్రయోజనాలు వివరించారు. ప్రత్యేకించి ఎలక్ట్రానిక్ వస్తువులపై తగ్గిన పన్ను రేట్ల గురించి చెప్పారు. గతంలో 18 శాతం నుంచి 28 శాతం వరకు ఉండేవని, ఇప్పుడు చాలా వస్తువులకు 5 శాతం నుంచి 12 శాతం వరకు మాత్రమే వర్తిస్తున్నాయని తెలిపారు. ఉదాహరణకు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లపై 18 శాతం జిఎస్టి ఉండగా ఇప్పుడు 12 శాతానికి తగ్గిందని, టీవీలు, రిఫ్రిజిరేటర్ల వంటి పెద్ద ఉపకరణాలపై 28 శాతం నుంచి 18 శాతానికి, చిన్న ఉపకరణాలపై 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వివరించారు. ఈ తగ్గింపుల వల్ల వినియోగదారులకు 5 వేల రూపాయల నుంచి 20 వేల రూపాయల వరకు ఆదా అవుతుందని వార్డు ప్రజలకు చెప్పారు. డాక్టర్ చదలవాడ అరవిందబాబు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రజలకు జిఎస్టి సంస్కరణల గురించి స్పష్టమైన అవగాహన కల్పించింది. ప్రభుత్వం ఈ సంస్కరణల ద్వారా సామాన్యులకు ఆర్థిక భారం తగ్గించి, వస్తువులు సులభంగా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు. గడప గడపకు తిరిగి ప్రజలతో మాట్లాడుతూ ఈ మార్పులు రోజువారీ జీవితంలో ఎలా సానుకూల ప్రభావం చూపుతాయో ఉదాహరణలతో వివరించారు. ప్రజలు ఈ సమాచారాన్ని స్వాగతించి, ప్రభుత్వ నిర్ణయాలను అభినందించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయుడు, పట్టణ టీడీపీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, ఛాంబర్ ప్రెసిడెంట్ వనమా సాంబశివరావు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, పార్టీ నాయకులు కపలవాయి విజయకుమార్, ఆఫీస్ ఇంచార్జ్ తాళ్లూరి సత్యనారాయణ, కొట్ట కిరణ్, వార్డు సెక్రటరీ షేక్ బచ్చే మస్తాన్, 29వ వార్డు ఇంచార్జ్ పట్టణ తెలుగుదేశం పార్టీ వనమా పవన్ కుమార్, 29వ వార్డు జనసేన ఇంచార్జ్ వీరాంజనేయులు, తవ్వా వీరాంజనేయులు, బింగి భరత్, మాజేటి పుల్లారావు, షేక్ ముస్తఫా, వార్డు ప్రజలు, నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





# భూసార పరీక్షా ఫలితాల కార్డుల పంపిణీ

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం బుడంపాడు గ్రామంలో గురువారం రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ రైతులకు భూసార ఫలితాల కార్డుల ప్రాధాన్యత గురించి వివరించారు. భూసార ఫలితాల ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, జీవ ఎరువుల వినియోగం, అలాగే వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. తదుపరి, వరి పంట వేసిన రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను అమ్ముకోవాలనుకుంటే, వారు తప్పనిసరిగా ఆర్ఎస్కే కేంద్రాలలో ఈకేవైసీ (%వ -ఖ్జ%) చేయించుకోవాలని సూచించారు. అలాగే డిజిటల్ క్రాప్ సర్వే (ఈ పంట), ఇంకా నమోదు చేయని రైతులు తక్షణమే ఆర్ఎస్కే కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలు బలోపేతం

- రాజుపాలెం సర్పంచ్ పులిబండ్ల అశోక్
- గ్రీన్ అంబాసిడర్లకు, షెడ్డు మిత్రలకు శిక్షణ కార్యక్రమం




**రాజుపాలెం మేజర్ న్యూస్::** కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఉప ముఖ్యమంత్రి, మరియు పంచాయితీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాధిస్తామని రాజుపాలెం గ్రామ సర్పంచ్ పులిబండ్ల అశోక్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న గ్రీన్ అంబాసడర్లకు, షెడ్ మిత్రాలకు,పచ్చదనం-పరిశుభ్రత మరియు క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం మండల కేంద్రమైన రాజుపాలెంలోని చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రంలో (డంపింగ్ యార్డు) గురువారం జరిగింది. ఈవోపిఆర్డీ పగడాల ముక్కంటి అధ్యక్షతన జరిగిన ఈ ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిబండ్ల అశోక్ పాల్గొని తమ గ్రామంలో జరుగుతున్న చెత్త సేకరణ, తడి పొడి చెత్త గ్రేడింగ్ విధానం, తదనంతరం దశలవారీగా చేస్తున్న పద్దతులను అధికారులకు, అంబాసడర్లకు వివరించారు. కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు ప్రోత్సాహకరంగా పాలన కొనసాగిస్తున్నారని ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి పంచాయితీలో సంపద సృష్టి జరగాలని, పంచాయితీలు స్వతంత్రంగా బలపడాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెత్త సేకరణ సమయంలో గ్రామాల్లో ప్రజలకు ప్రతిరోజూ తడిచెత్త పొడిచెత్త వేరుచేయాలని ఓపికగా మీరే చెప్పాలని పేర్కొన్నారు.అలాగే ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలంటే అది గ్రీన్ అంబాసిడర్ల వల్ల మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. చెత్త సేకరణ సమయంలో గృహిణిలకు మీరొక కుటుంబ సభ్యులుగా ప్లాస్టిక్ వద్దు-పర్యావరణం ముద్దు అని తెలియజేయాలని సూచించారు. ఏ గ్రామంలో ఐతే సంపూర్ణంగా చెత్తను సేకరిస్తారో ఆ గ్రామంలో వ్యాధులు వ్యాపించవని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం వల్ల వాతావరణం ఆహ్లాదంగా ఉంటుందని తెలిపారు. చెత్త సేకరణ ద్వారా ఆదాయం సృష్టించాలని, తద్వారా పంచాయితీలకు ఆర్థిక పరమైన సపోర్టు లభిస్తుందని తెలియజేశారు. ఈ శిక్షణానంతరం జరిగిన సభా కార్యక్రమంలో కూటమి నాయకులు పగడాల శ్రీనివాసరావు, చొక్కా మల్లికార్జునరావు, దుడుకు రామారావు, కొజ్జా శ్రీనివాసరావు, గుదారి గంగారావు, కేదారి రమేష్, చిట్టెంశెట్టి గోపి, సఖినాల ధర్మారావు, మొర్రిబోయిన శ్రీనివాసరావు, చంద్రశేఖర్ నాయక్, వెంకటేశ్వర నాయక్, అధికారులు మరియు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## ఆడపిల్లల సంఖ్యను పెంచుదాం..

# ఆడ,మగ సముతుల్యాన్ని సాధిద్దాం

**తెనాలి, మేజర్ న్యూస్:** గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నిషేధ చట్టం నిబంధనలను అనుసరించి ప్రజలకు తెలియజేస్తూ సమాజంలో స్త్రీ, పురుషులు సమానమేనని, స్త్రీ పురుషుల మధ్య ఎలాంటి వివక్ష ఉండరాదని నందులపేట పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. ఈ చట్టం గర్భం ధరించడానికి ముందుగానీ, గర్భం ధరించిన తర్వాత పుట్టబోయే బిడ్డ యొక్క లింగ నిర్ధారణను నిరోధిస్తుంది. సంబంధిత గర్భిణీకి గాని ఆమె బంధువులకు గాని ఏ విధమైన వివరాలను వెల్లడించడం నిషేధం. ఈ చట్టం గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని ఆరోగ్య సిబ్బందికి సుచించారు. ఎవరైనాను లింగ నిర్ధారణను బయటకు వెల్లడించినచో చట్టప్రకారం జైలుశిక్ష విధించబడునని తెలియజేశారు. గర్భస్థ పిండ స్త్రీ అని తెలియగానే గర్భస్థ పిండహత్యను పాల్పడితే సమాజానికి కూడా ఎంతో ద్రోహం చేసిన వారు అవుతారు. పుట్టబోయే శిశువు ఆడైనా మగ అయినా అందుకు కారణం తండ్రి అనే విషయం ప్రజలు



తెలుసుకోవాలనీ,తరాలు మారిన ఆడపిల్లలైనా చిన్నచూపు చూడకూడదని దయచేసి ఆడపిల్లలను గర్భంలోనే త్రుంచి వేయకండి నేటి తరానికి అమ్మతనాన్ని అందించనివ్వండి అని తెలియజేశారు. సమావేశానికి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్ చింతల ప్రసన్నపుష్పలత, సూపర్వైజర్ బండారు మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ దీపాల శ్రీనివాసరావు, అలా వేణు గోపాలరావు, హరికృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ కోత

**తెనాలి, మేజర్ న్యూస్:** విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా పట్టణంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్, సుల్తానాబాదు, సుందరయ్య నగర్ ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ కోత విధిస్తున్నట్లు ఆ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. తెనాలి డీ 2 సెక్షన్ పరిధిలోని అంగారకుడిని, ఇండస్ట్రియల్, సుల్తానాబాద్ ఫీడర్ల లైన్ల మరమత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



# పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపర్చాలి..

## కమీషనర్ అప్పలనాయుడు

**తెనాలి, మేజర్ న్యూస్:** మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు గురువారం శానిటరీ డివిజన్లను సందర్శించారు. పట్టణంలోని ఐదు, ఆరు డివిజన్లలో పర్యటించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. పారిశుధ్య సిబ్బంది మస్టర్ కార్యాలయాలను సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. నగర దీపికలు, సిబ్బందితో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ మెరుగుపర్చాలని సూచించారు. చెత్త సేకరణ సక్రమంగా అమలు చేయాలని కోరారు.

# ఐతానగర్ సమాధుల తోట స్థలం కేటాయించాలి



**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలి పట్టణంలోని ఐతానగర్ ప్రాంత ప్రజలు దశాబ్ద కాలంగా సమాధుల తోట స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాధుల తోట స్థలం కేటాయించాలని మంత్రి మనోహర్ ను కోరారు. గురువారం మంత్రి కార్యాలయంలో ఐతానగర్ ప్రాంత ప్రజలు మంత్రి మనోహర్ ను కలిసారు. దురదృష్టవశాత్తు ఎవరైనా మరణించినా సమాధి చేయటానికి ఒక్క అడుగు భూమి కూడా లేని దుస్థితి నెలకొంది. ఈ అత్యవసర సమస్యపై స్థానిక ప్రజలు మరియు చర్చి పెద్దలు ఎన్నోసార్లు అధికారులను కోరినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదు. తోట స్థల సాధన కమిటీ నిర్వాహకులు గత నెల గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్, తెనాలి మున్సిపల్ కమిషనర్, తెనాలి తహశీల్దారు కి వినతిపత్రం సమర్పించారు. కమిటీ సభ్యులు లింగరావు సెంటర్ వద్ద ఐదు రోజుల పాటు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10 వేల పాంప్లెట్లు పంపిణీ చేసి ప్రజలకు సమాధుల తోట అవసరతను తెలియజేయడం, అలాగే ఐతానగర్ పరిధిలోని అన్ని చర్చి సేవకులు మరియు పెద్దలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 5000 మంది ప్రజల సంతకాలు సేకరించబడ్డాయి. రాష్ట్ర మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ ను కమిటీ సభ్యులు కలసి వినతిపత్రం మరియు సంతకాల పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాధుల తోట స్థలం అవసరత వాస్తవమని మాకు తెలుసు. ఈ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటికే పది సంవత్సరాలుగా హామీలు మాత్రమే వినిపిస్తున్నాయి. ఈసారి స్థలం కేటాయింపు జరిగే వరకు మా పోరాటం ఆగదు. మా స్వరం వినిపించక తప్పదు అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సమాధుల తోట స్థల సాధన కమిటీ సభ్యులు, స్థానిక చర్చి సేవకులు, పెద్దలు, అనేక మంది విశ్వాసులు పాల్గొన్నారు.

# దీపం పథకం ద్వారా 2.40 కోట్ల మహిళలకు ఉచిత సిలిండర్లు- మంత్రి మనోహర్



**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలి పట్టణంలోని ప్రగాఢకోటయ్య నగర్ లో దీపం 2 పథకం కింద ప్రభుత్వం అందించే మూడో విడత ఉచిత గ్యాస్ సిలిండర్లు మంత్రి మనోహర్ లబ్ధిదారులకు అందించారు. లబ్ధిదారులను కలిసి నగదు వారి ఖాతాల్లో జమ అవుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దీపం పథకం పారదర్శకంగా అమలుకు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 2.40 కోట్ల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని తెలిపారు. ప్రతి విడతలోనూ లబ్ధిదారులకు నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. కొంత మందిలో నగదు జమ కావడం లేదన్న అపోహ ఉందని, కచ్చితంగా జమ చేస్తామని తమ బ్యాంకు ఖాతాలను పరిశీలన చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 3.51 లక్షల మందికి, రాష్ట్రంలో 8 లక్షల మందికి ఒక విడతలో లబ్ధి చేకూరుతున్నదని తెలిపారు. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడంలో కూటమి ప్రభుత్వం జాప్యం లేకుండా వ్యవహరిస్తున్నదని చెప్పారు. ఆయన వెంట పలువురు అధికారులు, పార్టీ నాయకులు ఉన్నారు.




## మాయాబజార్ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే నసీర్

గుంటూరుమేజర్ న్యూస్: మాయాబజార్ ప్రాంతంలో ట్రాపిక్ సమస్యకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నియోజకవర్గంలో గురువారం డిప్యూటీ మేయర్ సజీల, సర్కిల్ ఇన్ స్పెక్టర్ అశోక్ తో కలిసి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాయాబజార్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాయాబజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా అడుగు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో వ్యాపారులు, కార్మికులు పని చేస్తున్నారని అన్నారు. అయితే ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నందున ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నగరంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్థానిక అక్రమణలు తొలగించాలని ఈ సందర్భంగా వ్యాపారులను నసీర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చీష్టి, సయ్యద్ అన్వర్, ఎస్ఎస్పీ జాదా, హిదాయతుల్లా, జునేత్, సుభాని, ఫహీముల్లా, ఖాసిం షరీఫ్, కలీం, గఫారి, రసూల్, ఖాజా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త ' పోస్టర్ విడుదల

**నరసరావు పేట మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మెప్మా 'ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త ' పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా . కార్యక్రమంలో మెప్మా పీడీ, ఎల్డీఎం రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఉదయ్ పూర్ పర్యాటక పర్యటన సక్సెస్ కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం

- ఏపీకి త్వరలో కొత్త పర్యాటక ప్రాజెక్టులు రానున్నాయన్న మంత్రి దుర్గేష్
- కర్నూల్ లో మంత్రి కందుల దుర్గేష్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కర్నూలు జనసేన పార్టీ నాయకులు
- జీఎస్టీ 2.0 సంస్కరణల ఉత్సవ్ లో పాల్గొన్న మంత్రి దుర్గేష్

కర్నూల్ : ఉదయ్ పూర్ పర్యాటక పర్యటన సక్సెస్ కావడంపై మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే ఏపీకి కొత్త పర్యాటక ప్రాజెక్టులు రానున్నాయని స్పష్టం చేసారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఏపీలో మరింత పర్యాటక అభివృద్ధి జరగనుందని పేర్కొన్నారు. కర్నూల్ జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో భాగంగా రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ నుండి హైదరాబాద్ మీదుగా కర్నూలుకు విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కు స్థానిక హెూటల్ కె ఫార్చ్యూన్ లో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కర్నూలు జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ 2.0 సంస్కరణల ఉత్సవ్, వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయగా ఆ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, విజినరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.





## మెప్మా సమీక్ష సమావేశం

**పల్నాడు మేజర్ న్యూస్:** కలెక్టర్ కృతిక శుక్ల మెప్మా సిబ్బంది తో సమీక్ష నిర్వహించటం జరిగినది. ఒక కుటుంబం-ఒక వ్యాపారవెత్త. గురించి చర్చించారు. జీవనోపాధులు లో భాగంగా 51 కొత్త జీవనోపాధులు వివరించే బుక్ లేట్ ని కలెక్టర్ కృత్తికా శుక్ల, మెప్మా పీడీ . మురళి కృష్ణ లీడ్ బ్యాంకు మేనేజర్ కలిసి ఆవిష్కరణ చేయటం జరిగింది. కార్యక్రమంలో మెప్మా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు





## వివాహ ఆహ్వానం కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, మేజర్ న్యూస్:** వినుకొండ నియోజవర్గం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామం నందు అమరేసు వారి వివాహ ఆహ్వానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మానాయుడు గారు వారితోపాటు నియోజవర్గ స్థాయి నాయకులు మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ హత్య కేసులో ఏడుగురు నిందితుల అరెస్టు

- హత్యకు ప్రేమ వివాహమే కారణం
- మూడు కత్తులు, స్కూటీ స్వాధీనం
- ముద్దాయిల అరెస్టులో చొరవ చూపిన పోలీస్ శాఖ సిబ్బందికి ఎస్పీ అభినందనలు
- విలేకరుల సమావేశంలో ఈస్ట్ డీఎస్పీ అజీజ్

గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్: కుర్ర నాగ గణేష్ చంపిస్తానని బెదిరించి మరీ హత్య చేసిన కీర్తి దుర్గారావుతో పాటు ఆయనకు సహకరించిన మరో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ అజీజ్ పేర్కొన్నారు. ఈ హత్యకు ప్రేమ వివాహమే కారణం అని విచారణలో తేలిందన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలోనే పాత గుంటూరు సిఐ కే. వెంకట ప్రసాద్ అద్వర్యంలో ముద్దాయిల ఆచూకి కోసం మూడు పోలిస్ టీంలతో గాలించామన్నారు. పాతగుంటూరు సిఐ కి వచ్చిన సమాచారం మేరకు గుంటూరు రూరల్ మండలం, అడవితక్కెళ్లపాడు పంచాయితీ గొర్లవారి పాలెం వెళ్ళు రోడ్డులో టాప్ కిడ్స్ స్కూల్ సమీపంలో ముద్దాయిలను ఈ నెల 15 న అరెస్ట్ చేశామన్నారు. ఈనెల 7న కుర్ర నాగ గణేష్, అతని స్నేహితుడు సంగుల కరుణతో కలిసి గుంటూరులోని ముత్తూట్ ఫైనాన్స్కు వచ్చి పని ముగించుకొని బుడంపాడు తిరిగి వెళ్తూ ఉండగా, పొన్నూరు రోడ్ లోని 'ఎం ' కన్వెన్షన్ హాల్ సమీపంలోకి రాగానే కీర్తి దుర్గారావు, మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి కాపు కాసి స్కూటీ పై వచ్చిన కుర్ర నాగ గణేష్ బండిని అడ్డగించి హత్య చేసినట్లు వెల్లడించారు. అడ్డం వచ్చిన అతని స్నేహితుడు సంగుల కరుణని కూడా చంపడానికి ప్రయత్నం చేసినట్లు ఆయన తెలిపారు. రక్తపుమడుగులో ఉన్న క్షతగాత్రుడిని హాస్పిటల్ కి తరలించగా ఘటన స్థలంలోనే నాగ గణేష్ చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి తండ్రి శివాంజనేయులు పిర్యాదు మేరకు పాత గుంటూరు పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశమని డీఎస్పీ వివరించారు. హత్య కేసులో తెనాలి మండలం, కొలకలూరు గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు కీర్తి దుర్గారావు 9న కోర్టులో లొంగిపోయి రిమాండ్ లో ఉన్నారన్నారు. అరెస్ట్ అయిన వారిలో షేక్ నూర్ బాష జిలానీ, బలైన లోకేష్, తుమ్మల శివయ్య, జంపని వంశీ, శాఖమురి గోపి కృష్ణ, కీర్తి పాములు, దాసరి వీరయ్య లు ఉన్నారు. ఈ కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేయడం లో ప్రతిభ కనబరిచిన పాత గుంటూరు పోలిస్ సీఐ కె.వెంకట ప్రసాద్,, ఎస్ ఐ ఎన్.సీ. ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ 2485, వి రామారావు, హెడ్ కానిస్టేబుల్ 317, ఎండీ నూరుద్దీన్, కానిస్టేబుల్ 4090, కె. గోపాల్ కృష్ణ, కానిస్టేబుల్ 4167, పి.మురాల్, కానిస్టేబుల్ 4203, ఏ. శ్రీనివాసరావు, కానిస్టేబుల్ 4103, డి. రాజశేఖర్ ను ఎస్పి వకుల్ జిందాల్ అభినందించినారు







## స్కూల్ గేమ్స్ లో హర్ష ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థి ప్రతిభ

**గుంటూరు విద్య ప్రభాతవార్త:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 గుంటూరు డిస్ట్రిక్ట్ టీం వాలీబాల్ టీం కి బి .లోకేష్ రెడ్డి, సెకండ్ ఇయర్ ఎంపీసీ హర్ష ఐఐటి మెడికల్ అకాడమీ నుంచి సెలెక్ట్ అయ్యాడు. సెలెక్ట్ అయిన సందర్భంగా హర్ష ఐఐటి మెడికల్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపల్ కే .బాబ్జి , పి టి ఎల్ పి యు స్టేట్ ప్రెసిడెంట్ లెక్చరర్స్ మరియు స్టూడెంట్స్ అందరూ కూడా అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అకాడమిక్ పరమైన అంశాలలో ప్రతిభ కాకుండా వివిధ క్రీడా పరమైన అంశాలలో కూడా ప్రగతిని సాధించే విధంగా మా అకాడమీ కృషి చేస్తుందన్నారు విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం ద్వారా పోటీ తత్వాన్ని అలవర్చుకోవటమే కాకుండా మానసిక శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ కే బాబ్జి మాట్లాడుతూ హర్ష మెడికల్ ఐఐటి అకాడమీ క్రీడా పరమైన అంశాలలో విద్యార్థులను తగిన ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బి లోకేష్ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు.


**బహిరంగ ప్రకటన**

నా క్లయింటు అయిన గుంటూరు, సంజీవయ్యనగర్ 3/5వ లైను, డోర్.నెం.7-6-743, కాపురస్తురాలు ముట్లూరి స్టాలిన్ గారి భార్య జాలా శిరీష గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ది.05-10-2025 తేదిన గుంటూరు సిటీ, అరండల్‌పేట 8వ లైనులో జిరాక్స్ కొరకు వెళ్ళినపుడు ఒరిజినల్ దస్తావేజు నెం. 20309/2006 ది.28-12-2006 యస్.ఆర్.ఓ. గుంటూరు పోయినది.ఈ లింకు డాక్యుమెంటు విక్రయ దస్తావేజు 3902/2022కు లింకు డాక్యుమెంటు అయివున్నది. ఎంత వెతికిననూ, విచారించిననూ దొరికియుండలేదు. కావున సదరు పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నాక్లయింటుకు గాని అందజేయగలరు.

**పొన్నం రవీంద్ర బాబు**, అడ్వకేటు
జె.కె.సి. కాలేజి రోడ్డు, గుంటూరు. సెల్: 9866304725

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల



**రాజుపాలెం మేజర్ న్యూస్:** గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా రాజుపాలెం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక మెడికల్ కాలేజీలను పూర్తిచేయకుండా ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారని, పేద విద్యార్థులకు మేలు చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చి అందులో ఏడు పూర్తి చేసి, మిగిలిన 10 కాలేజీలు నిర్మాణ దశలో ఉండగా, వాటిని పూర్తి చేయకుండా కుటుంబ ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని అందుకోసం కోటి సంతకాల సేకరణ చేసి పంపిస్తామని తెలిపారు, అదేవిధంగా వైసిపి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని జగన్మోహన్ రెడ్డి సంకల్పించారని, ప్రతి గ్రామం నుండి ఇద్దరు చొప్పున పేర్లు ఇవ్వాలని, తర్వాత గ్రామ కమిటీలు వేస్తామని, పార్టీ కోసం ఎవరైతే గట్టిగా పని చేస్తారో వారికి మన ప్రభుత్వం అధికారంలో రాగానే వారికి మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు, తదనంతరం రాజుపాలెం గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి దొంత రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, బండి కోటి నాగిరెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, భాష, జానీ, జంగం నరసింహారావు, సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, మండల యువజన నాయకులు బత్తుల శివయ్య, బిట్ర రాజశేఖర్, వెంకటేశ్వర రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్నెళ్లలో పాత కోటయ్య గుడికి మెట్ల దారి

జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** కోటప్పకొండ పాత కోటయ్య గుడికి ఆరు నెలల్లో మెట్ల దారి ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. గురువారం సాయంత్రం ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతం కోటప్పకొండను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సందర్శించారు. త్రికోటేశ్వర స్వామిని దర్శించుకోవడంతో పాటు స్థానిక ఎకో పార్కు, చిల్డ్రన్స్ పార్కు, నాగరవనాలను పరిశీలించారు. రానున్న కార్తీక మాసం, సంక్రాంతి, శివరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని కోటప్పకొండకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కోటప్పకొండపై ఆధ్యాత్మిక పర్యాటకంతో పాటూ ఎకో టూరిజం, సైట్ సీయింగ్ వంటి ఆహ్లాదక పర్యాటకానికి అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, కోటప్పకొండ ఈవో, జిల్లా దేవదాయ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.










## ప్రజల సమస్యలను భ్రమరాసిటీ యాజమాన్యం పరిష్కరించాలి :సిపిఐ

**గుంటూరు మేజర్ న్యూస్:** శ్రీ భ్రమరా జన్నిత్ సిటీ వెంచర్ యాజమాన్యం" అచట నివసిస్తున్న ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. వీధి దీపాలు లేక "భ్రమరా వెంచర్ జెన్నిత్ సిటి" అంధకారమయమై పోయిందని అచటి ప్రజలు వాపోతున్నారు. రాత్రుల యందు ఇంటి నుండి బయటకు రావడానికి ఆచటి ప్రజలు భయపడుతున్నారు. రాత్రులందు సంచరించు విషసర్పాలు విషక్రిములు కీటకాదుల బారిన పడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వినుకొండ ఏరియాలో "శ్రీ భ్రమరా జెన్నిత్ సిటీ వెంచర్" ఆవరణలో స్థానిక సిపిఐ బృందం పరిశీలన. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన "శ్రీ భ్రమరా జన్నిత్ సిటీ వెంచర్ల" లో నివసిస్తున్న ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం బయటపడింది. భ్రమరా వెంచర్ యాజమాన్యం అచ్చటి నివాస ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

## ప్రసిద్ధ కవి కరీముల్లాకు అబ్దుల్ కలాం సేవా పురస్కారం

**మాచర్ల మేజర్ న్యూస్:** వివియన్ గార్డెన్స్ లో వినుకొండ పట్టణానికి చెందిన ప్రసిద్ధ కవి కరీముల్లాకు ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సభలో అబ్దుల్ కలాం సేవా పురస్కారం ప్రదానం చేశారు. అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు పాషావలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మద్రాసు యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతి, ప్రొఫెసర్ మాడభూషి సంపత్ కుమార్ చేతుల మీదుగా కరీముల్లాను ఘనంగా సత్కరించారు. ఇప్పటివరకు ఇరువై ఆరు పుస్తకాలు రాసిన కరీముల్లా కవిగా వినుకొండ వాడైనా కవిత్వపరంగా ప్రపంచం వాడని పలువురు సాహితీవేత్తలచే కొనియాడ పడ్డారు. ఆయన రాసిన పుస్తకాలు పలు విశ్వవిద్యాలయాలలో ఎంఏ తెలుగు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ఉన్నాయి. కరీముల్లా కవిత్వం ఆంగ్లం,కన్నడ,హిందీ,ఒరియా,ఉర్దూ భాషల్లో అనువదించబడి విఖ్యాతి పొందాయి. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు కరీముల్లా జీవితం మరియు కవిత్వంపై అందుగులపాటి శ్రీనివాసరావు అనే పరిశోధకుడు పిహెచ్డీ చేశారు.. అలీఘర్ యూనివర్సిటీ, మైసూర్ యూనివర్సిటీ నందు పలువురు పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు కవులు, కళాకారులు కరీముల్లాను అభినందించారు.

## జి డి సి సి బ్యాంక్ మేనేజర్ల సాధారణ సమావేశం

**గుంటూరు మేజర్ న్యూస్:** పట్టణం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు ఉమ్మడి గుంటూరు జిల్లా జీడీసీసీ బ్యాంకు మేనేజర్ల సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సీఈఓ అజయ్ కిషోర్, బ్యాంకు మేనేజర్లు అధికారులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ గా సెల్ బాబు ఎన్నిక

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** (ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ) ఏఐహెచ్ఆర్పి కౌన్సిల్, యాంటీ కరప్షన్ క్రైమ్ కంట్రోల్ విభాగానికి రాష్ట్ర చైర్మన్ గా సెల్ బాబును ఎన్నుకున్నారు. హెచ్ఆర్పి కౌన్సిల్ ఫౌండర్ సిరాజుద్దీన్, నేషనల్ సెక్రెటరీ హాఫీస్ హుస్సేన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐహెచ్ఆర్పి కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ గా నియమితులైన సెల్ బాబు మాట్లాడుతూ మానవ హక్కుల మీద పోరాటం చేయడంలో తన వంతు సహాయసహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్



**వినుకొండ మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయ%శీ% లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

## మీడియా ప్రతినిధులపై దాడిని ఖండించిన ఏపీయూడబ్ల్యూజే

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** గుంటూరులో మీడియా ప్రతినిధులు సాయి, నాగేశ్వరరావు, చైతన్య, వలి పై జరిగిన దాడిని ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా, నగర కమిటీలు తీవ్రంగా ఖండించాయి. విధి నిర్వహణల ఉన్న జర్నలిస్టులపై భౌతిక దాడులు చేయడం హేయమైన చర్యయని అన్నారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరగకుండా చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కర్నూలు మోదీ కార్యక్రమంలో పాల్గొన్న జీవి, మంత్రులు

**వినుకొండ మేజర్ న్యూస్:** కర్నూలులో జరిగిన ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ లో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ,కేంద్ర రాష్ట్ర మంత్రులతో ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గ పాల్గొన్నారు. సభ విజయవంతమైనందుకు జీవీ ఆంజనేయులు రెండు రోజులుగా కర్నూలులో మకాము వేసి పార్టీ శ్రేణులను సమన్వయపర్చి తన వంతు కృషిని చేశారు. సభ విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు జీవీ ఆంజనేయులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి వరాల జల్లు కురిపించిన ప్రధాన మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

